ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
ఆదివారం 9 నవంబర్ 2025
పేజీలు : 10





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుటుంబ సభ్యులతో సోమశిల లో సందడి.

మిగతా 2లో



# శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చదవాలి

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థినులను సూచించారు. శనివారం ఆయన భూత్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి

రాష్ట్ర అభివృద్ధి పట్ల దృఢ సంకల్పంతో,నిరంతరం ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఆయనతోపాటు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాగన్న గారు శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల పార్టీ అధ్యక్షులు వీసం చెన్నయ్య సాగర్, తదితరులు ముఖ్యమంత్రిని కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నర్వ నవంబర్ 8 ప్రజా జ్యోతి



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రి జూపల్లి ఆటో జర్నీ

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా సహచర మంత్రి దామోదర రాజనర్సింహా తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆటో ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ఆటో నడిపి కార్యకర్తల్లో జోష్ నింపారు.

కొల్లాపూర్ నవంబర్ 8 ప్రజా జ్యోతి.

మిగతా 2లో



## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జైలు శిక్ష

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



## సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బచ్చు రామకృష్ణ

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం హైదరాబాదులో ఆయన నివాసంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట,భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్ ఉన్నారు. నాగర్ కర్నూల్ : నవంబర్ 08 ప్రజా జ్యోతి

# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుటుంబ సభ్యులతో సోమశిల లో సందడి



**కొల్లాపూర్ నవంబర్ 8 ప్రజా జ్యోతి.**
అల్లు అర్జున్ కుటుంబ సభ్యులతో సోమశిల కు రావడంతో టూరిజం సిబ్బంది ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు హైకాన్ స్టార్ అల్లు అర్జున్ కుటుంబ సభ్యులతో కలిసి కొల్లాపూర్ మండల్ సోమశిల గ్రామం పర్యటక కేంద్రానికి శనివారం సాయంత్రం వచ్చారు. అల్లు అర్జున్ మొహానికి మాస్క్ ధరించారు నేరుగా కుటుంబ సభ్యులతో సోమశిల లోని వీఐపీ పుష్కర ఘాట్ వద్దకు అల్లు అర్జున్ కాన్వాయ్ రావడం గమనించిన ప్రజలు ఆశ్చర్యపోయారు. అక్కడ కొద్దిసేపు కుటుంబ సభ్యులతో కృష్ణానదిపై అలలను ప్రకృతి వాతావరణాన్ని ఆస్వాదించారు అక్కడ ఉన్న ఏకో టూరిజం అధ్వారములో ఏర్పాటు చేసిన లాంచీలో కుటుంబ సభ్యులతో కొద్దిసేపు వాతావరణాన్ని తిలకిస్తూ ఉన్నారు.మళ్లీ హైదరాబాదుకు బయలుదేరారు అని అక్కడ టూరిజం సిబ్బంది తెలిపారు.

# శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చదవాలి

## కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ

మహబూబ్‌నగర్, నవంబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి): పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థినులను సూచించారు. శనివారం ఆయన భూత్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులతో ముచ్చటిస్తూ, "ప్రతిరోజూ పాఠశాలకు క్రమంగా హాజరై, పాఠ్యాంశాలను పూర్తిగా అర్థం చేసుకుని సతత అధ్యయనంతో శ్రేష్ఠ ఫలితాలు సాధించండి" అని ప్రోత్సహించారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రత్యేక తరగతులు, పాఠ్యబోధనపై మరింత దృష్టి పెట్టాలని, విద్యార్థినులు ప్రతి విషయంలో అప్డేట్‌గా ఉండేలా పాఠశాల నిర్వహణలో శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యం, ఆరోగ్య పరిరక్షణ, భోజన నాణ్యత అంశాలపై ఎల్లప్పుడూ పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. వంటశాలలో విద్యార్థినుల కోసం వండిన భోజనాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ కిషన్ తదితర అధికారులు కలెక్టర్‌తో పాటు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జైలు శిక్ష

## జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**నాగర్ కర్నూల్ : నవంబర్ 08 ప్రజా జ్యోతి** కల్వకుర్తి మరియు ఊరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులపై కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కావ్య జైలు శిక్ష తో పాటు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జైలు శిక్ష విధించిబడిన వారు కొంగారి గౌతమ్ (25)గాంధీనగర్ కల్వకుర్తి ఇతనికి 3 రోజుల జైలు శిక్ష మరియు రూ.500/- జరిమానా, తలకొండపల్లి రాములు మార్చాల గ్రామం కల్వకుర్తి మండలం ఇతనికి 3 రోజుల జైలు శిక్ష రూ.500/- జరిమానా, నాగనూలు శివకుమార్ ఎల్లికల్ గ్రామం కల్వకుర్తి మండలం ఇతనికి 24 గంటల జైలు శిక్ష 600/- జరిమానా, దాదమోని వెంకటయ్య ఎల్లికల్ గ్రామం మండలం కల్వకుర్తి, ఎండి.అల్తాఫ్ రాంనగర్ కాలని నాగర్ కర్నూల్ ఇతనికి 500 జరిమాన,షోషల్ సర్వీస్, మహబూబ్ పాష జే పి నగర్ కల్వకుర్తి ఇతనికి 1,100 /- జరిమానా 24 గంటల జైలు శిక్ష, ఊర్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సాంబ మల్లేష్ కు 1,000 రూ. జరిమానా,ఎన్.వెంకటేష్ మాధారం గ్రామం 1100 జరిమానా,శేఖర్ రెడ్డి రాంరెడ్డి పల్లి గ్రామం 1,100 రూ. జరిమానా, మల్లయ్య ముచ్చర్ల పల్లి గ్రామం 1200 రూ.జరిమానా. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపితే వాహనం సీజ్ తో పాటు కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కొల్లాపూర్ నవంబర్ 8 ప్రజా జ్యోతి.**
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ కటౌట్ ఏర్పాటు చేసి ఎన్టీఆర్ చివరిస్తా దగ్గర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో భారీ కేకు కట్ చేసి బాణసంచాలు కాల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మునిసిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని కొట్టం పెద్ద మౌలాలి శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు చేపలు పట్టడానికి ఇంట్లో నుంచి వెళ్లి రాత్రి 7 గంటల సమయం వరకు తిరిగి ఇంటికి రాలేదు అని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా బీమా కాల్వ పక్కన అతని యొక్క బట్టలు మరియు చెప్పులు కనపడ్డాయి. శనివారం ఉదయం ఏడు గంటలకు సమయంలో బీమా కాలువలో శవం తేలుతూ కనిపించగా కుటుంబ సభ్యులు బోరుమని ఏడ్చారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కే రాణి కేసు నమోదు చేయడం జరిగిందని వారు అన్నారు.

# సి.ఎం.ఆర్. పూర్తి వేగవంతం

# అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తక్షణ చర్యలు

**మహబూబ్‌నగర్, నవంబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లాలో సి.ఎం.ఆర్. డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ మండలాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హన్వాడ, మహమ్మదాబాద్, గండీడ్ మండలాల్లో శుక్రవారం ఆయన పలు ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేశారు.



దేశాయిపల్లి గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, అన్ని పీపీసీ సెంటర్లు రేపటిలోగా తెరవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో సి.ఎం.ఆర్. డెలివరీ 96 శాతం పూర్తయిందని, మిగిలిన 4 శాతం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మిగిలిన పనులు పూర్తిచేయాల్సిన ఐదు రైస్ మిల్లులు లక్ష్మీ బాలాజీ, షిర్డీ సాయి, లక్ష్మీ వెంకటేశ్వర, మంజునాథ, శ్రీ రామ తనిఖీ చేసి, 24 గంటలు మిల్లులు నడిపి సి.ఎం.ఆర్. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యవేక్షణ బాధ్యతను సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్య గౌడ్‌కు అప్పగించారు. పనులు పూర్తి చేయని మిల్లులకు ఖరీఫ్ 2025-26 సీజన్‌లో అలాట్మెంట్లు ఇవ్వవద్దని డీసీఎస్‌వో, డీఎంసీఎస్ అధికారులకు సూచించారు.

తదుపరి గండీడ్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన, గత వారం గుర్తించిన సమస్యలు పరిష్కారమయ్యాయా అని సమీక్షించారు. ఇన్కుడు గుంత పనులు త్వరగా పూర్తిచేయాలని, సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించారు. విద్యార్థినులు పాటలు పాడిన తీరు చూసి వారిని ప్రశంసించారు. అదేవిధంగా హన్వాడ మండలంలోని వేపూర్ గ్రామంలో ఎఫ్‌పీ షాప్ నం.14 తనిఖీ చేసిన సందర్భంగా, డీలర్ వద్ద ఆటెంటిఫికేషన్ సర్టిఫికేట్ లేకపోవడం, షాప్ బోర్డు సరిగా లేకపోవడాన్ని గమనించి, డీలర్‌కు షోకాజ్ నోటీసు ఇవ్వాలని హన్వాడ తహసీల్దార్‌ను ఆదేశించారు. లబ్ధిదారుల వద్ద బియ్యం నాణ్యత గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన డా. వెన్న ఈశ్వరప్ప గారు



**గండీడ్ నవంబర్ 08(ప్రజా జ్యోతి)** గండీడ్ మండలం,వెన్నచేడ్ గ్రామానికి చెందిన అలికే దస్తమ్మ గారు అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన విషయం గ్రామ బిజెపి నాయకుల ద్వారా తెలుసుకొని మన ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప గారు వారి కుటుంబ సభ్యులకు రూ.5000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో..గండీడ్ మండల ఉపాధ్యక్షులు గడ్డమీది మల్కయ్య, శక్తి కేంద్రం ఇన్చార్జులు రాములు, నరేందర్,బూత్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మరియు వెంకటేష్ , రాజు, అంజిలయ్య, గణేష్, నర్సింలు, వెంకటయ్య మరియు బిజెపి కార్యకర్తలు,తదితరులు పాల్గొనడం జరిగింది..

## అభాగ్యులను అక్కున చేర్చుకున్న సఖి కేంద్రం

**కల్వకుర్తి, నవంబర్ 8 ( ప్రజా జ్యోతి) :** కల్వకుర్తి పట్టణానికి చెందిన కప్పేర లక్ష్మి (30) భర్త రాములు చని పోవడంతో ముగ్గురు చిన్న పిల్లలు అనూష(4) కాసీం (3) కన్నయ్య (1)తో పాటు అనాథగా మిగిలి పోయింది. భర్త చనిపోవడంతో ఆదేరు



వు లేక దిక్కు తోచ్చని స్థితిలో ఉండడానికి ఇల్లు లేక కల్వకుర్తి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో దినావస్థలో తిరుగుతుంటే కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ గమనించి శనివారం నాగర్ కర్నూల్ జిల్లా సఖి కేంద్రానికి తెలియజేయడంతో సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ టీ,సరిత, సిబ్బందితో వచ్చి తల్లి లక్ష్మికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లితోపాటు ముగ్గురు చిన్నారులని జిల్లా సఖి కేంద్రానికి తరలించాడం జరిగింది.ఈ సందర్భంగా వెంటనే స్పందించిన సఖి కేంద్రానికి బాబిదేవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆబాగ్యులను సఖి కేంద్రం ఆదరించాడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.



# సొంత నిధులతో పనులు చేస్తున్న సుధాకర్ గౌడ్

- అధికారంలో ఉన్న వ్యక్తులు కూడా ఆ పనులు చేయలేరు
- తమ గ్రామ ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా నేను ఉన్న అంటూ ముందుకు పోయే వ్యక్తి
- అధికారులకు సిగ్గు అనిపించడం లేదా



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 8:** అలంపూర్ నియోజకవర్గం ఐజా మండలం చిన్న తాండ్ర పాడు గ్రామాల మధ్య ఉన్న రోడ్డుకు జెసిబి తో పనులు ప్రారంభం.చిన్న తాండ్ర పాడు గ్రామ మధ్య లో ఉన్న రోడ్డు గత పది సంవత్సరాలుగా గుంతల మాయంతో ఉండేది అందరికీ తెలిసిందే కానీ అధికారంలో ఉన్న ఇంతకుముందు ఎమ్మెల్యే గాని ఇప్పుడున్న ఎమ్మెల్యే గాని ప్రజల సమస్యలు రోడ్డు రవాణా సమస్యలు ఏమాత్రం పట్టడం లేదు. ఎమ్మెల్యే గాని ఎమ్మెల్సీ గాని ఇప్పుడున్న ప్రభుత్వ నాయకులు గాని ఎవరు కూడా ఆ రోడ్డును పట్టించుకోవడం లేదు.కానీ ఆ రోడ్డు వెళ్లే మార్గాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి గ్రామ నివాసి అయిన పెద్ద నాగర్ కర్నూల్ టిడిపి పార్టీ ఇంచార్జ్ సుధాకర్ గౌడ్ అపుడపుడు ఆగుంతలకు మట్టి ని తన నడుము వంచి శ్రమతో గుంతలను పూడిచే వారు. నీ వర్షాకాలంలో పెద్ద పెద్ద వెహికల్స్ తిరగడం వల్ల మరి ఎక్కువ గుంతలు ాకావడంతో.శనివారం రోజు తన సొంత నిధులతో జెసిబిని పెట్టి ఆగుంతలు పూడిచే కార్యక్రమానికి ూనుకున్నారు. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. జెసిబి పనులు చేయడానికి దాదాపు 10 గంటల టైం పట్టింది.చాలాసార్లు కూడా ఇప్పటికైనా ఈ రోడ్డు గురించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా లాభం లేకుండా పోయింది.అందుకే ప్రజలకు ఇబ్బందులు కలుగా కుండా ఉండాలంటే నేనే మళ్ళీ ప్రత్యేకంగా చొరవతో ఈ పనులను ప్రారంభించడం జరిగిందని మాట్లాడం జరిగింది.చిన్న తాండ్రపాడు అభివృద్ధికై గత 7 సం " లనుండి వెనుకంజ వేయకుండా నిలబడ్డ గ్రామ సుధాకర్ గౌడు.ఆయన చేస్తున్న పనులను బట్టి చుట్టుపక్కల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.అధికారులు చేయలేని పనులు చేయడం అంటే అంత ఆశ మాసికాదు అని అంటున్నారు ప్రజలు.

# భూములు ఆక్రమించేవారిపై చర్యలు తీసుకోవాలి



**వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 8:** మా భూములను దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు శనివారం వెల్దండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన రైతులు దేరంగుల సత్యనారాయణ, వెంకటయ్య, సాలయ్య, సత్తయ్య, యాదయ్య, యాదమ్మ, చిన్న జంగయ్య లు మాట్లాడుతూ వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం గొల్లోనిపల్లి శివారుకు చెందిన 237 సర్వేనెంబర్లో గల 10 ఎకరాల 6 గంటల భూములను తరతరలుగా మా తాత కాలం నుంచి మాకు సంక్రమించిన భూములపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రికార్డులలో తరతరాలుగా మా పేర్లే ఉన్నాయి.మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, ఇతర గ్రామాలకు చెందిన మరి కొద్ది మంది వ్యక్తులు కలిసి తప్పుడు పత్రాలు సృష్టించి తరతరాలుగా సాగు చేసుకుంటున్న మా భూములను దౌర్జన్యంగా ఆక్రమించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూమి చుట్టూ కడీలతో కంచె ఏర్పాటు చేసుకున్నాం. కంచెను ధ్వంసం చేసి, మా భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ,మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారని రైతులు ఆరోపించారు. అధికారులు స్పందించి మా భూములకు, మాకు రక్షణ కల్పించాలని కోరారు. మా భూములను దౌర్జన్యంగా, అక్రమంగా ఆక్రమించాలని ప్రయత్నిస్తే అందరం కలిసి ఆత్మ హత్య చేసుకుంటామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పంచాయతీ కార్యదర్శి కుటుంబానికి కలెక్టర్ పరామర్శ

## ప్రభుత్వ సాయం చర్యలకు ఆదేశాలు

**మహబూబ్‌నగర్, నవంబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూత్పూర్ మండలం హస్నాపూర్ గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మూసాపేట మండలం వేముల గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి పార్థివదేహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ప్రభుత్వ పరంగా అందించవలసిన అన్ని సాయాలు, ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి కి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కిషన్ తదితర అధికారులు ఉన్నారు.



# తల్లి బిడ్డ క్షేమం



**కల్వకుర్తి, నవంబర్ 8 ( ప్రజా జ్యోతి) :**
కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ మహిళా హైమావతికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందజేశారు.108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే తోటపల్లి గ్రామానికి చేరుకున్నారు. అప్పటికే ఆమెకు పురిటి నొప్పులు అధికం కావడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్ పరిస్థితిని అర్థం చేసుకొని ఆమెకు ఇంటి దగ్గరనే సుఖ ప్రసవం చేశారు. ఆమె మొదటి కాన్పులో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. వారికి ప్రథమ చికిత్స నిర్వహించి, అంబులెన్స్ లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని చెప్పడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు మెడికల్ టెక్నీషియన్ వరప్రసాద్, పైలెట్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నర్వ నవంబర్8(ప్రజాజ్యోతి )**
జూబ్లీహిల్స్ లో జరుగుతున్న బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కి మద్దతుగా ప్రచారంలో భాగంగా వెంగల్ రావు నగర్ డివిజన్ ఇంచార్జ్ గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు పశుసంవర్ధక,పాడిపరిశ్రమాభివృధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ. డా.వాకిటి శ్రీహరి అన్న గారి ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి గారు,నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నాగన్న శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు నంగి మహేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, పాతర్ చెడు గ్రామఅధ్యక్షులు మహేష్ , నాగిరెడ్డి పల్లి గ్రామ అధ్యక్షుడు చంద్ర శేఖర్, గ్రామ అధ్యక్షులు రాము ,కుర్వ చిన్న ఆశన్న గారు,కల్వాల్ మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ ,,పాల్గొన్నారు...

# నల్లమల్ల వాసి.. కందూర్ సుధాకర్ కి స్పెషల్ సెర్మని అవార్డు







**నాగర్ కర్నూల్ నవంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్నానికి చెందిన మాజీ ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ కి ప్రగతి ఫౌండేషన్.. తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిగా శాఖ సౌజన్యం తో.. గతంలో ఉమామహేశ్వర క్షేత్ర అభివృద్ధికి చేసిన సేవలకు గాను స్పెషల్ సెరమణి జూరి అవార్డు ఇవ్వనున్నట్లు ఆ సమస్త చైర్మన్, ఫౌండర్ డాక్టర్ శ్రీనివాస్ రాజ్ పేర్కొన్నారు. అవార్డులకు ఎంపికైన వారికి అవార్డుల మహోత్సవ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం తరపున ఆదివారం మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ అవార్డులు ప్రధానం చేయనున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. అవార్డుకు ఎంపికైన కందూరు సుధాకర్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి ప్రగతి ఫౌండేషన్ హైదరాబాద్ వారు స్పెషల్ సెర్మని అవార్డుకు ఎంపిక చేసినందుకు ఆ సమస్త ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రివర్యులు బండారు దత్తాత్రేయ, రాజకీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య, సినీ ప్రముఖులు బాబు మోహన్ తో పాటు ఉన్నతమైన వ్యక్తుల మధ్య అవార్డు తీసుకోవడం సంతోష దగ్గ విషయమని కందూరు సుధాకర్ పేర్కొన్నారు. కాగా ఈ అవార్డుకు ఎంపికైనందుకు నల్లమల్ల ముద్దుబిడ్డ కందూరు సుధాకర్ కి కవులు మేధావులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు

# రైతాంగానికి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లాల సుఖాంత రెడ్డి



**నర్వ నవంబర్ 8 ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఆయన అన్నారు, శనివారం నర్వ మండల కేంద్రంలోని ఆయన వ ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన నెరవేర్చాలన్నారు, అనేక హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా నెరవేర్చలేక పోతున్నదన్నారు, ప్రస్తుతం నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో అభివృద్ధి పేరుతో శిలాఫలతలకు పూజలు చేసి వదిలేసి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, రైతులకు వరి కొనుగోలు పై కింటాకు 500 బోనస్ రైతులకు అందడం లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు కావడంలేదని ఆయన అన్నారు, నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో సాగునీటి కాలువలు ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులకు నిదిలిస్తామని ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు, నర్వ మండలంలోని నర్వా టు రాంపూర్ గేటు డబుల్ రోడ్డు అన్నాడు సింగిల్ రోడ్డు కూడా గతి లేదని చేశారు, జగన్ పల్లె నుండి నర్వకు వీటి రోడ్డు అన్నారు ఎక్కడుంది అన్నారు, శిలాఫలకలకే పరిమితమైంది శిలా పలకలే తప్ప శాశ్విత పరిష్కారాలు కానరావడం లేదని ఆయన అన్నారు, స్థానిక ఎన్నికలను వాయిదాల మీద వాయిదాలు వేయడంతో గ్రామాల్లో సర్పంచులు లేక గ్రామాభివృద్ధి పనులన్నీ కుంటుపడిపోతున్నాయని ఎద్దేవ చేశారు, నర్వ మండల కేంద్రంలోని జాంద్రగుట్ట స్థలములో జూనియర్ కాలేజీ పనుల పేరుతో 40 లక్షల నిధులను దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు, కాంగ్రెస్ పాలన రెండేళ్లు గడుస్తున్నప్పటికీ గ్రామాలలో ఇచ్చిన హామీ లకు శాశ్వత పరిష్కారాలు లేవని ఆయన అన్నారు , మంత్రి మూడు నెలల నుండి నర్వ మండలం కు వచ్చిన దాఖలాలే లేవని ఆయన అన్నారు, గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నవేనన్నారు, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రావడం లేదని ఆయన అన్నారు, ఇచ్చినామీలలో ఆడపడుచులకు 2500 రూపాయలు ఏమయ్యాయి అన్నారు, కొత్త పింఛన్ల ఊసే లేదన్నారు, సదరన్ క్యాంపు ద్వారా ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే సర్టిఫికెట్లు తెచ్చుకుని దరఖాస్తులు చేసుకున్నా వికలాంగులకు ఇంతవరకు కొత్త పింఛన్లు ఎందుకు ఈ చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఉన్నత నడకన ఎందుకు సాగుతున్నాయి అన్నారు అవసరమైన వారి కల్లా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం లేదని ఆయన అన్నారు, ఇలా నోటికి వచ్చిన మాటలతో సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తూ ఉంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ది చెబుతారని ఆయన అన్నారు, అనంతరం బిజెపి జాతీయ అధ్యక్షుడు ఎల్కే అద్వానీ గారి 92వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా కేకును కోసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అజిత సింహారెడ్డి, రామ్ రెడ్డి హనుమంత్ రెడ్డి, మిట్టి హనుమంతు, విజయ్, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు







**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 08( ప్రజజ్యోతి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నారాయణ పేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి.వేణుగోపాల్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని,పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ గా ముఖ్యమంత్రి హోదాలో నారాయణపేట ప్రజల చిరకాల కోరికయినటు వంటి 'పేట' కొడంగల్ ఎత్తిపోతల నిర్మాణం మరియు రైల్వే లైన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి గారికి దక్కుతుందన్నారు. వారి జన్మదినం సందర్భంగా పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్టివో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిమూద్ ఖురేషి,మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు రహమాన్ చాంద్,పోర్ల మైనొద్దీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వ మనోజ్,అఖిల్ రెడ్డి,కార్తీక్, పల్లా అనిల్,బండి అనంద్,సిద్ధన్ లక్ష్మణ్,జనార్దన్, బస్సప్ప, రామ్ గోపాల్, జనార్ధన్ గౌడ్,అఖిల్ ,రవి గౌడ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ**

**వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 8:**
వెల్దండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ %ఽ% అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మూడవ అనిల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పేరు మీద కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్నులు డిక్షనరీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాని గడీల పాలన నుండి విముక్తి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు అవినీతి రహిత పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో మట్ట శివ గౌడ్, బాదేపల్లి అరుణ్, పుట్ట శివ, సమీర్, సతీష్, అఫ్రోజ్, జీవన్, మల్లేష్, కుమార్, రఘు, అరవింద్, పాల్గొనడం జరిగింది.

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.**

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లి అదేవిధంగా రాష్ట్రానికి వారి సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తారని ఆకాంక్షించారు సామాన్య జడ్పీటీసీ స్థానం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన తీరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎంతో ఆదర్శమని కార్యకర్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు.ఎత్తం కృష్ణయ్య. పోతుల వెంకటరెడ్డి. బత్తుల యాదయ్య.వంగల వెంకటరెడ్డి.బత్తుల గంగులు.మదుగం శివ.ఏత్తం వెంకటేష్.మీసాల పెద్దరాముడు.సంగెం వెంకటయ్య. మదుగం బలపీరు.రఘు పెబ్బేటి మహేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

**వృద్ధాశ్రమంలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**కల్వకుర్తి, నవంబర్ 8 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి పట్టణంలో డిడబ్ల్యూఓ , పిబిఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమ నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు .మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఒక క్వింటాల్ బియ్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి నూనె , కందిపప్పును వృద్ధులకు అందజేశారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు సమకూర్చిన పండ్లను వారు వృద్ధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి కొండల్ , నాయకులు షాన్ వాజ్ ఖాన్ గోరటి శ్రీనివాసులు, రవీందర్ , పాండురంగారెడ్డి, చిత్తారి శీను, హరిదాసు, జమ్ముల శ్రీకాంత్ , ప్రవీణ్, భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ ,శేఖర్, రామకృష్ణ, చంద్రయ్య, మహేందర్, శ్రీశైలం ,వంశీ, పరుశరామ్ ,మహిళా నాయకురాలు రేష్మ బేగం ,రెహానా ,రజిత తదితరులు పాల్గొన్నారు.

**సేవా కార్యక్రమాలతో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం**

**మహబూబ్‌నగర్, నవంబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం శనివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణుల సమన్వయంతో భారీ స్థాయిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్. పి. వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీర్ఘాయుష్మంతులై మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. పేద, మధ్యతరగతి, బలహీన వర్గాల సంక్షేమం, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు.రక్తదానం ద్వారా సేవా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును మహబూబ్‌నగర్ కాంగ్రెస్ శ్రేణులు ప్రజాహిత భావంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి అధ్యక్షుడు రాములు యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, సిజె బెనహర్, ఎర్రుల నాగరాజు, తిరుమల వెంకటేష్, రామకృష్ణ, చెన్నయ్య, చంద్రమౌళి, యాదిరెడ్డి, కిషన్ నాయక్, ఖాజా, చందు యాదవ్, కుమార్, దోమ పరమేష్, గోవింద్ యాదవ్, అలీం, వర్ధ రవి, పాతూరి రమేష్, జె. వెంకటయ్య, శ్యాం, కలీం పాల్గొన్నారు.




